


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం | 05 | ఆగస్టు | 2026 | పేజీలు: 08


ఇంద్రేశంలో పారదర్శకత కోల్పోయిన పురపాలక అధికారులు

అక్రమ భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక అధికారుల దన్ను

ఫ్లోర్‌కు రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వసూళ్లు ?

పట్టణ ప్రణాళిక విభాగం తీరుపై తీవ్ర విమర్శలు

నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులకు అంతస్తులు

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన, బాధితులకు దక్కని భరోసా

యూ ఆకారంలో కూల్చివేత

ఒత్తుత్తిగా కూల్చివేతలు

### ఓవైపు కూల్చివేతలు మరో వైపు

# చక చకా పనులు...!



పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి: ఇంద్రేశంలో నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు (ఫ్లోర్లు) నిర్మాణం చేపడుతున్నారు. భవన అనుమతుల సమయంలో తీసుకునే నక్ష(ప్లాన్)కు విరుద్ధంగా యథేచ్ఛగా నిర్మాణాలు చేసుకుంటున్నారు. ప్రశ్నించే వరకు చూద్దామనే ధోరణిలో ఉండి అడ్డదిడ్డంగా నిర్మిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అడిగినంతా కాసులివ్వడంతో వారు భవనం వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో అక్రమ నిర్మాణాలు చకచకా సాగుతున్నాయి. తప్పదనుకుంటే నిర్మాణం పూర్తయ్యాక అధికారులు తాఖీదులిచ్చి చేతులు దులిపేసుకుంటారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా ప్రజల ప్రాణ భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణ ప్రణాళిక అధికారుల ..మిగతా 2లో





## వచ్చిన కళ్యాణ "లక్ష్మీ" మళ్లి పోయిందటగా... ఎందుకని...?

అధికారుల ముడుపుల జాతర
ఆడపిల్ల పథకానికి పాతర

సోషల్ మీడియా వేదికగా బయటపడ్డ బాగోతంపై విమర్శలు

2


పెళ్లి జరిగింది 2015 - పథకం వచ్చింది 2025

అదే వివాహంపై రెండుసార్లు ధృవీకరణ పత్రం జారీ చేసిన పంచాయతీ కార్యదర్శులు

వివాహితులకు అందజేసిన చెక్కును గుట్టు చప్పుడు కాకుండా అధికారులు వెనక్కి తీసుకున్నట్లు ఆరోపణలు

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



## బాలింతలెందరు ?



కేంద్రానికి వస్తున్నారా !

అంగన్వాడి కేంద్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో: అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత ..మిగతా 2లో

## ప్రజల దరికి ప్రగతి ఫలాలు

రాష్ట్ర కార్మిక గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మందమర్రి, అక్షిత ప్రతినిధి: జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ..మిగతా 2లో







## నైపుణ్యంతోనే బంగరు భవిత

సవాళ్లను ఎదుర్కొనేలా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని పిఎం. కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, నూతనంగా ఏర్పాటు చేసిన స్కిల్ అండ్ ఇన్నోవేషన్ ..మిగతా 2లో

## బాలింతలెందరు ?

**మొదటి పేజీ తరువాయి...**

అధికారులకు సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం--3 ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాల సంఖ్య ఎంత అని , వారందరూ ప్రతిరోజూ కేంద్రానికి హాజరవుతున్నారా లేదా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరును ఏ విధంగా నమోదు చేస్తున్నారని , అటెండెన్స్ నిర్వహణ ను పరిశీలించారు.చిన్నారులకు ప్రతిరోజూ ఏ విధమైన పోషకాహారం ఇస్తున్నారని , చదువు,ఆటల ఏ విధంగా నేర్పిస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీశారు.అనంతరం చిన్నారులకు రంగులు, బొమ్మలు చూపించి వాటి పేర్లు చెప్పించాలని ప్రోత్సహిస్తూ వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని , పాలు, గుడ్లు, పప్పులు తదితర పోషకాహార పదార్థాలు తగినంతగా సరఫరా అవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత శాతం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు.ఎప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని గర్భిణీ స్త్రీ ని కలెక్టర్ తెలుసుకున్నారు. స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, జిల్లా జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలుగా వారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు సంబంధించిన అన్ని ఫారాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి సేకరించాలని సూచించారు. ఇంకా మిగిలి ఉన్న వారి నుండి కూడా ఫారాలు సేకరించి, పూర్తిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిచూసి సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో శిశు సంక్షేమ అధికారి శ్రీనివాస్, యంపిడిఓ నవీన్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతోనే బంగారు భవిత

**మొదటి పేజీ తరువాయి...**

సెంటర్‌ను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో నెలకొల్పిన క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యా సంస్కృతి, విద్యార్థుల్లో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం తనను ఎంతో ఆకట్టుకున్నాయని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరుస్తూ ఆత్మవిశ్వాసంతో పాల్గొనడం వెనుక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని ప్రశంసించారు.పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల్లో ఆధునిక మౌలిక వసతులు, క్రీడా సదుపాయాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, స్మార్ట్ తరగతి గదులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టింకరింగ్ ల్యాబ్‌లు, వృత్తి విద్యా ప్రయోగశాలలు, ఇన్నోవేషన్ సెంటర్లు విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని చెప్పారు.విద్యార్థులు భవిష్యత్తులో ఇంజనీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు, అధికారులు, కళాకారులుగా రాణించాలని ఆకాంక్షించిన కలెక్టర్, పాఠ్యాంశాలతో పాటు ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు స్కిల్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ 12వ తరగతి విద్యార్థుల తరగతి గదిని సందర్శించి వారితో మాట్లాడారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు వై. సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓవైపు కూల్చివేతలు
# మరో వైపు చక చకా పనులు...!




**మొదటి పేజీ తరువాయి...**

వసూళ్లు పరాకాష్టకు చేరుకోవడంతో సర్కార్ చర్యలకు ఉపక్రమించింది. మరో పురపాలక సంఘంలోనూ అధికారులపై త్వరలో సస్పెన్షన్ వేటు పడనుందని తెలుస్తోంది.

**ఓ వైపు కూల్చివేతలు.. మరోవైపు చక చక పనులు...**

ఇంద్రేశం పుర పాలక సంఘం పరిధిలో మంగళవారం అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కూల్చివేతలు నిర్వహించారు. ఓవైపు కూల్చివేతలు జరుగుతున్న సమయంలో.. మరో వైపు నిర్మాణాలు ఆగకుండానే చక చక నడిచాయి. కూల్చివేతలు తూతూ మంత్రంగా జరిపారు. ఇష్టం సారంగా ఎటువంటి "సెట్ బ్యాక్" లేకుండా నిర్మాణం జరుగుతున్న.. పూరపాలక అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**ఎవరికి సమాచారం లేకుండా కూల్చివేతలు...**

బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు కూల్చివేసే సమయంలో పట్టణ ప్రణాళిక అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొంటారు. ఏ శాఖ అధికారులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా కూల్చివేతలు చేయడం వెనుక "మత్తులబ్"ఏముందో అర్థం అవడం లేదు? దీనితో స్పష్టంగా అర్థం అవుతుంది ఏమంటే ఇంద్రేశం పూరపాలక అధికారులతో బిల్డర్లు ములాకత్ అయినట్లు అర్థమవుతుంది. రెండు గంటలే కూల్చివేతలు నిర్వహించారు. ఒక రంధ్రం వేసి వదిలేశారు. అక్రమ నిర్మాణాలపై పూరపాలక అధికారుల చిత్తశుద్ధి ఇలా ఉంది. పురపాలక అధికారులు తమ విధులు జవాబుదారీతనంగా నిర్వహించడం లేదని పలువురు పట్టణవాసులు విమర్శిస్తున్నారు.1300 వందల గజాలలో ఒకే నిర్మాణం కొనసాగిస్తున్న అక్రమ నిర్మాణదారుడికి.. పట్టణ ప్రణాళిక అధికారుల సహాయ, సహకారాలు పుష్కలంగా ఉన్నాయని పలువురు తెలుపుతున్నారు. ఇంద్రేశం పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలపై ప్రతి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదులు వెళుతున్న.. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుక భాగంలో ఉన్నారో అర్థం అవడం లేదు? సంగారెడ్డి జిల్లా పాలనధికారి తక్షణమే బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

### వచ్చిన కళ్యాణ "లక్ష్మీ"
# మళ్లి పోయిందటగా.... ఎందుకని...?

**అధికారుల ముడుపుల జాతర**
**ఆడపిల్ల పథకానికి పాతర**

**సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద యువతుల వివాహాల కోసం రూ. ఒక 1 లక్ష 116 లు ఆర్థిక సాయం అందించేందుకు 'కల్యాణ లక్ష్మి' పేరుతో (మైనార్టీలకు 'షాదీ ముబారక్') పథకాన్ని అమలు చేస్తోన్న విషయం తెలిసిందే.ముఖ్యంగా ఈ పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఈబీసీ వర్గాలకు చెందిన అర్హులైన వధువుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.కాగా వికలాంగ యువతులకు మాత్రం ప్రభుత్వం ఈ సహాయం రూ.1 లక్ష 25 వేల 145 గా అందిస్తోంది.రాష్ట్రంలో స్థానికంగా ఉంటూ వివాహం నాటికి వధువు వయస్సు 18 ఏళ్లు నిండి ఉండి, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలి (ఎస్సీ,ఎస్టీలకు రూ. 2 లక్షలు మాత్రమే) సాధారణంగా మొదటి వివాహానికి మాత్రమే ఈ పథకం వర్తిస్తున్న విషయం అధికారులతో పాటు ప్రతి ఒక్కరికి తెలిసిందే.కానీ అందుకు బిన్నంగా సూర్యాపేట జిల్లాలో ఓ కల్యాణ లక్ష్మీ చెక్కు పంపిణీపై ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన చర్చానీయాశీశమైంది. సోషల్ మీడియా వేదికగా బయటకు పొక్కిన ఈ బాగోతాన్ని అధికారులు ఇంతకాలం దాచిపెట్టడం వెనుక ముడుపులు అందాయనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

**అసలు విషయం ఇది**

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని తశీగేళ్లగూడెం గ్రామంలో వెలుగు చూసిన ఈ ఘటనపై అధికారులు ఇప్పటి వరకు ఎందుకు బయట పెట్టలేదనే విమర్శలు బహిరంగ ప్రదేశాల్లో వినిపిస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే గునగంటి రేణుక వెంకటేశ్వర్లు దంపతులకు చెందిన గునగంటి రమాదేవికి అదే మండలంలోని చేదేళ్ల గ్రామానికి చెందిన దేశగాని అంజితో 2015 జనవరి 2 లో వివాహం జరిగింది.కాగా నాడు ఏమి జరిగిందో ఏమో కానీ అట్టి దంపతులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు సంఖ్య 2024 కేఎల్ 231214254 తో దంపతులు తమ పేర్లతో నమోదు చేసుకున్నారు.వీరి వివాహ ధ్రువీకరణ పత్రాన్ని మొదట ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.నరేష్ జారీ చేయగా, రెండవ సారి అదే గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పి.సంజయ్ కుమార్ వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసినట్లు వారికి అందజేసిన నోటీసుల ద్వారానే తెలిసింది.దీనితో ఆ దంపతులకు సుమారు 5 నెలల క్రితం వారికి కళ్యాణ లక్ష్మీ చెక్కును సంబంధిత శాఖ అధికారులు అందజేశారనేది విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది.ఈ విషయం సోషల్ మీడియా ద్వారా బయటకు రావడంతో విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు సంబంధిత వ్యక్తులు, అధికారులు, సాక్షులకు 2026 , మే 6న నోటీసులు అందజేశారు. అందుకు ఆర్డీవో కార్యాలయంలో పైన పేర్కొన్న వారంతా 2026 మే 8 న జరిగే విచారణకు హాజరు కావాలని కూడా అందులో పేర్కొన్నారు. అందుకు వారంతా ఆరోజు హాజరై అధికారులకు వివరణ ఇచ్చినట్లు కూడా తెలిసింది. అందుకు ప్రభుత్వ పథకాల పేరుతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయాలనే దురుద్దేశంతో ఉన్న ఆ కుటుంబాలపై సంబంధిత శాఖ అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఇట్టి విషయాన్ని గుట్టుగా ఉంచడంపై మండలంలో విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## ప్రజల దరికి ప్రగతి ఫలాలు

**మొదటి పేజీ తరువాయి...**

బి1 క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలో సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి దాదాపు 95 శాతం చెల్లింపులు చేయడం జరిగిందని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణ పనులు సుమారు 50 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కబరస్థాన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నుండి శ్రీనివాస గార్డెన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు రాత్రి వేళలలో మెరుగైన రవాణా, భద్రతా సౌకర్యాలు కల్పించే విధంగా లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

# రుద్రంగి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరు

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ





రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగానే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,ఈ కేంద్రాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ పొందిన యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు,అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.



## భారీ వర్షానికి నివాస గృహంలోని చేరిన వరద నీరు

### సంఘటనా స్థలానికి చేరుకున్న నగర మేయర్ కోలగాని శ్రీనివాస్

### యుద్ధ ప్రాతిపాదికన చర్యలకు ఆదేశాలు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నగరపాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్ సుభాష్ నగర్ ప్రాంతంలోని ఓఇంటిలోకి వరద నీరు చేరిన విషయం తెలుసుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. నగరంలోని సుభాష్ నగర్ నుండి రెడ్డి ఫంక్షన్ హాల్, డి మార్ట్ వెళ్ళు దారిలో పుల్లెల ఆసుపత్రి పక్కన ఓ నివాస గృహంలోకి రాత్రి కురిసిన వర్షానికి వరద నీరు చేరగా మున్సిపల్ సిబ్బందితో కలిసి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఇంటిలోకి చేరిన వరద నీటిని ఎత్తిపోసే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఇంట్లోకి చేరిన వరద నీటిని డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది మోటార్ల ద్వారా తొలగించే పనులు చేపట్టారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గంగారం గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా

# "ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు" ప్రారంభం

### గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, ఏటా ఆగస్టు 1 నుండి 7వ తారీకు వరకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా ఈరోజు గజ్వేల్ మండలం గంగారం గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సంవత్సరం థీమ్ "తల్లిపాలతో ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు"గా నిర్ణయించారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, నవజాత శిశువుకు రోగనిరోధక శక్తి, ఆరోగ్యకరమైన ఎదుగుదల దీర్ఘకాలిక ఆరోగ్యంపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. కార్యక్రమంలోని ముఖ్యాంశాలు లిఅమ్మ పాలు – అమృతంలి పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల నవజాత శిశు మరణాలను 22 శాతం వరకు తగ్గించవచ్చని, మొదటి 6 నెలలు కేవలం తల్లిపాలు, ఆ తర్వాత 2



సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు పౌష్టికాహారం ఇవ్వాలని నిపుణులు సూచించారు. కుటుంబ భాగస్వామ్యం తల్లిపాలు ఇవ్వడంలో తల్లితో పాటు కుటుంబ సభ్యులు, ముఖ్యంగా భర్త అత్తమామల సహకారం ఎంత అవసరమో వివరించారు. సామాజిక మద్దతు ఉంటేనే తల్లిపాల రేటు పెరుగుతుందని తెలిపారు. పని ప్రదేశాల్లో సౌకర్యాలు పనిచేసే తల్లులకు బ్రెస్ట్ ఫీడింగ్ కార్నర్లు, క్రెచ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అంగన్వాడీ మండల్ సూపర్వైజర్ విద్యావతి మాట్లాడుతూ "తల్లిపాలు కేవలం ఆహారం మాత్రమే కాదు, అది శిశువుకు మొదటి టీకా. ఇన్ఫెక్షన్లు, డయేరియా, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం వచ్చే అవకాశాలను కూడా తగ్గిస్తుంది" అని అన్నారు. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి గర్భిణి బాలింతకు తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ తరఫున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "ఆరోగ్యకరమైన సమాజానికి ఆరోగ్యకరమైన పిల్లలు అవసరం. అందుకు తల్లిపాలే పునాది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ ఎం. మోహన్, ఎం. రవి, ఎం. శ్రీనివాస్, ఎం. భాస్కర్, అంగన్వాడీ మండల్ సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్ అనిత, స్కూల్ టీచర్ సురేష్, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్ అనిత అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈ వారం రోజుల పాటు ఇంటింటికి అవగాహన ర్యాలీలు, పోస్టర్ల ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు.

## ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి, యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని కేవిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగ సాధకులకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఔషధ మొక్కలు, యోగాభ్యాసం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవసాని సరస్వతి సత్యనారాయణ, కార్పొరేటర్లు మాసం గణేష్, తాటి ప్రభావతి, యోగ నిర్వాహకులు ముత్యాల రమేష్, యోగ కమిటీ సభ్యులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి

### బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... చౌటుప్పల్ పరిధిలోని దివిస్ పరిశ్రమతో పాటు ఇతర పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. కంపెనీ స్థాపన కోసం స్థానిక రైతుల నుండి భూములు తీసుకొని




పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవశలు కల్పించకుండా ఇతర రాష్ట్ర ప్రాంతాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఇవి తెలంగాణ ప్రాంత వాసులకు చేస్తున్న అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలలో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఎడల బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ యువకుల హక్కుల కోసం బిఆర్ఎస్వి చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, ప్రవీణ్,రాఘవ,పిల్లలమర్రి సాయి, గంగాదేవి శివ, పానుగోతు తరుణ్ నాయక్, ఎర్ర శివ, గట్టు హరి సుందర్, ఎండి అత్తు, శ్యామల చింటూ, ఈశ్వర్ లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అర్హులను పారదర్శకంగా గుర్తించాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించవద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్ధిలో నూతన కమిటీ సభ్యుల పాత్ర కీలకం

## పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 4:** కాలనీల సమగ్రాభివృద్ధిలో నూతన కమిటీ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి కాలనీ నూతన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. ఇటీవల కాలనీ అధ్యక్షురాలిగా ఎన్నికైన దీప యెములతో పాటు ఉపాధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి బోగా వెంకటేష్, కోశాధికారి జయకర్, సంయుక్త కార్యదర్శి నర్సింహులు ఎల్.కే. యాదగిరి గౌడ్, కార్యవర్గ సభ్యులు రామాదేవి ఎన్., సుభాష్ ఎం., విజయ్ కుమార్ జి., సందీప్ జాదల తదితరులు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. భేటీలో కాలనీ అభివృద్ధి, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అధ్యక్షురాలు దీప యెములకు పరమేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**రామన్నపేట, ఆగస్టు 4 అక్షిత ప్రతినిధి :** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ) ఆధ్వర్యంలో మంగళవారం బాలల హక్కులు, బాలల రక్షణ, బాలల సంక్షేమ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం. మత్స్యగిరి మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సురక్షిత వాతావరణంలో జీవించే హక్కు ఉందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణతో పాటు సమగ్ర అభివృద్ధి ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కులని పేర్కొన్నారు. పిల్లలపై ఎలాంటి హింస, వివక్ష, నిర్లక్ష్యం జరగకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధంపై మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందే వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పిస్తూ 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టరీత్యా నేరమని, బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు.

అనంతరం పోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్--1098 సేవల గురించి వివరించి, పిల్లలకు సంబంధించిన సమస్యలు లేదా అత్యవసర పరిస్థితుల్లో 1098కు సమాచారం అందించవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. భార్గవి, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, స్కోప్ సంస్థ (ఎన్‌జీఓ) ప్రతినిధి బి. నరసింహరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామేశ్వరం వరకు మార్వాడీల 'కావడి యాత్ర'

## చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ప్రత్యేక పూజలు పాల్గొన్నఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్‌నగర్ మార్వాడి సంఘ్ ఆధ్వర్యంలో పవిత్ర శ్రావణమాసం( మార్వాడీల ఆచారం ప్రకారం.. ఆషాఢ మాస పున్నమి నుండి వారు శ్రావణమాసంగా భావిస్తారు. ) ఇందులో భాగంగానే మంగళవారం సంప్రదాయబద్ధంగా 'కావడి యాత్ర'ను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో నిర్వహించే ఈ యాత్రలో షాద్‌నగర్ రామ్ మందిర్ నుంచి పవిత్ర జలాలను కుండల్లో నింపి, కావడిలలో మోసుకుంటూ భక్తిశ్రద్ధలతో కాలినడకన రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుంటారు. అక్కడ శివలింగానికి ఆ పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించి, వ్యాపారాభివృద్ధి, కుటుంబ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ యాత్రలో మహిళలు, పురుషులు, చిన్నారులు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కావడిని చేతబట్టిన తర్వాత గమ్యస్థానానికి చేరుకునే వరకు కింద పెట్టకుండా మోసుకెళ్లడం ఈ యాత్ర ప్రత్యేకత. భక్తులంతా కాషాయ వస్త్రాలు ధరించి, పాదరక్షలు లేకుండానే పాదయాత్రలో పాల్గొన్నారు. శ్రావణమాసంలో కావడి యాత్ర చేయడం ద్వారా పరమశివుని అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. యాత్రలో భాగంగా చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుంచి తిరిగి రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పాదయాత్రగా బయలుదేరారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్లు తదితర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మార్వాడి సంఘ సభ్యులను వారు అభినందించారు.

కావడి పాదయాత్రలో పార్వతీ--పరమేశ్వరుల వేషధారణలో కళాకారులు, మహిళల సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయాలి

## వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** ఆగస్టు 7న బెంగళూరులో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండి గారి శ్రీధర్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ , వైస్ చైర్మన్ గోశిక వినయ్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వీరమల్ల కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ చారిత్రాత్మక సమావేశమని పేర్కొన్నారు. బీసీల ఐక్యత ద్వారానే హక్కుల సాధన సాధ్యమవుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ ఈ మహాసభకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఆగస్టు 7న బెంగళూరులో జరిగే ఈ మహాసభకు తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి బీసీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, బీసీ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ ఆలే చిరంజీవి , బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సిలువేరు శ్రీనివాస్ , బీసీ యువజన సంఘం నాయకులు ఉష్కాగుల నాగరాజు, క్లాత్ షోరూం అధ్యక్షులు కర్నాటి శ్యాంసుందర్ , ప్రవీణ్, నవీన్, ప్రదీప్, ఆకాష్, అరవింద్, సుధీర్, సుదర్శన్ లు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య





**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి, మున్సిపల్ చైర్‌పర్సన్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాళ్లతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ముల్కలగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమీప ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తాత్కాలికంగా తరలించిన చర్యను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులను తరలించిన సమీప ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులు,



విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రతికూల పరిస్థితులలోనూ విద్యా బోధన నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో ఎలాంటి ఆందోళన లేకుండా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, గ్రంథాలయ వినియోగం, క్రమబద్ధమైన బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొనేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.

అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించారు. మండల తహసీల్దార్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణాల పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ఎదురవుతున్న సమస్యలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి ఓ.పి. నమోదు, ఔషధ నిల్వ రిజిస్టర్లు, తల్లి–శిశు ఆరోగ్య సేవల రికార్డులు, టీకాల నమోదు వివరాలను పరిశీలించారు. దవాఖానలో మందుల లభ్యత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, వంటశాల, భోజనశాల, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం ప్రతిరోజూ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేకుల షెడ్లలోనే గ్రామపంచాయతీ కార్యాలయం..

### పల్సి గ్రామంలో ప్రజల ఆగ్రహం

### రూ.16 లక్షలతో ప్రారంభమైన భవనం అసంపూర్తి, రూ.13 లక్షల బిల్లులు చెల్లించినా పూర్తి కాని నిర్మాణం, ఎమ్మెల్యే పావర్ రామారావు పటేల్, కలెక్టర్ భవేష్ మిశ్రా వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి





**నిర్మల్ అక్షిత బ్యూరో ఆగస్టు 4 :** నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పల్సి గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండటంతో గ్రామపంచాయతీ కార్యాలయం ఇప్పటికీ రేకుల షెడ్లోనే కొనసాగుతోంది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో సుమారు రూ.16 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయి. నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయి. మాజీ సర్పంచ్ కాంట్రాక్టర్‌గా పనులు చేపట్టగా, సుమారు రూ.13 లక్షల వరకు బిల్లులు చెల్లించినప్పటికీ భవనం పూర్తికాకపోవడం పట్ల గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భవనం అందుబాటులో లేకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తాత్కాలికంగా రేకుల షెడ్లో నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజలకు జనన, మరణ ధ్రువపత్రాలు, పన్నులు, ఇతర గ్రామ పంచాయతీ సేవలు పొందడంలో తీవ్ర అసౌకర్యాలు ఎదురవుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు సతీష్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే పావర్ రామారావు పటేల్ ఎమ్మెల్యే నిధుల నుంచి సుమారు రూ.4 లక్షలు మంజూరు చేస్తే గ్రామపంచాయతీ భవనం పూర్తి అవుతుందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని కోరారు.

అదేవిధంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్వయంగా ఈ వ్యవహారాన్ని పరిశీలించి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. సత్యవ్వ--రాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఠాగూర్ పాండురంగ్ సింగ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ కనీస గ్రామపంచాయతీ కార్యాలయ భవనం కూడా పూర్తి చేయలేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు శాశ్వత కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని గట్టిగా డిమాండ్ చేశారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రతిపాదనపై అధికారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి




**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 4:** కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ప్రతిపాదించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుపై స్థానికులు వ్యక్తం చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హబ్సిగూడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) ఇంజి. పి. వెంకన్నను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నివాస ప్రాంతాల మధ్య విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల శబ్ద కాలుష్యం, వైబ్రేషన్ వంటి సమస్యలు తలెత్తి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల అభ్యంతరాలను గౌరవించి సాయిబాబా నగర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటును విరమించుకోవాలని లేదా జనావాసాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని అధికారులను కోరారు. ప్రజల భద్రత, ఆరోగ్యం, ప్రశాంత జీవనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇంజి. పి. వెంకన్న, ప్రజల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు తగిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిద్దాం... తల్లిపాలను ప్రోత్సహిద్దాం

### జీవితంలో తొలి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం:సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న





**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పునూరు సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలకు మరియు తల్లులకు, తల్లిపాలపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని వివరిస్తూ తల్లిపాలు మీ బిడ్డకు ప్రకృతి ప్రసాదించిన తొలి వరం. జీవితంలో తొలి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం, బలమైన రోగనిరోధక శక్తి మరియు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పునాది.

**తల్లిపాల ప్రయోజనాలు**

సంపూర్ణ పోషకాహారం అందిస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది,మెదడు ఎదుగుదలకు తోడ్పడుతుంది. తల్లి–బిడ్డల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది.తల్లి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుందన్ని గుర్తుంచుకోండి పుట్టిన వెంటనే తల్లిపాలు ప్రారంభించండి. తొలి 6 నెలలు తల్లిపాలే ఇవ్వండి. (నీరు కూడా అవసరం లేదు). 6 నెలల తరువాత అనుబంధ ఆహారంతో పాటు 2 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించండి. ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిద్దాం. తల్లిపాలను ప్రోత్సహిద్దాం ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం అన్ని కొప్పునూరు సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న అన్నారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నాగుల మల్లయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన నాగుల మల్లయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

నాగుల మల్లయ్య జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ఇటీవల విశాఖపట్నంలో రాకెట్ సాంకేతిక రంగంలో సేవలందిస్తున్న యువ శాస్త్రవేత్తలు, యువ ఇంజనీర్లు సంతోష్ కుమార్, కిరణ్, నాగరాజులను ఘనంగా సన్మానించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నుంచి యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములై విక్రమ్--1 వంటి అంతరిక్ష ప్రాజెక్టుల్లో కీలక పాత్ర పోషించడం గర్వకారణమని కొనియాడారు...

నాగుల మల్లయ్య బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల హక్కుల కోసం పోరాడిన నాయకుడని వారి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు..యువత ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు...

ప్రపంచం నేడు గ్లోబల్ విలేజ్‌గా మారిందని, అంతరిక్ష సాంకేతికత దేశాభివృద్ధికి కీలకమైందని పేర్కొన్న మంత్రి, జిల్లాకు చెందిన యువ ఇంజనీర్లు రాకెట్ నిర్మాణంలో భాగస్వాములు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. ఇలాంటి ప్రతిభావంతులను సన్మానించడం ద్వారా మరెందరో యువతకు స్ఫూర్తి కలుగుతుందని చెప్పారు...

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల వల్ల పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. పేదల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు...

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రుద్రంగిలో రూ.42 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులను ప్రారంభించడం కూడా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని అన్నారు...

సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, నాగుల మల్లయ్య వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు...

## కాజీపేట నూతన బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి

### పాక్స్ డైరెక్టర్ కాయిత రాజ్ కుమార్ యాదవ్



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** కాజీపేట నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కాజీపేటలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నటువంటి ఈ కాజీపేట బ్రిడ్జి వలన తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ధర్మారావు, కాళీ ప్రసాద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కులం ఒకటే కుటుంబం ఒకటే

### పెద్దకొత్తపల్లి రజక సంఘం సేవా కార్యక్రమం

### ఇంద్రకంటి రాములు కుటుంబానికి రజక వృత్తిదారుల సంఘం 5000 ఆర్థిక సహాయం



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్ద కొత్తపల్లి మండల లో మనిషి మనిషికి తోడుగా ఉండాలి అనే మానవతా విలువలకు కట్టుబడి రజక వృత్తిదారుల సంఘం మరోసారి తన గొప్పతనాన్ని చాటుకుంది. పెద్ద కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన రజక కులస్తులు ఇంద్రకంటి రాములు అకాల మరణం చెందడం రజక కుటుంబాలకు తీరని విషాదం. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రజక వృత్తిదారుల సంఘం పెద్దలు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మేము అందరం ఒకటే. మీ కష్టం మా కష్టం అంటూ ఓదార్పునిచ్చారు. కుటుంబానికి కొంత ఉపశమనం కలిగించేందుకు సంఘం తరపున 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇది కేవలం డబ్బు మాత్రమే కాదు, ఆపదలో ఉన్న కుటుంబానికి రజక కులం అండగా ఉందనే భరోసా. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ, రజకులు అంటే కష్టజీవులు. సమాజానికి సేవ చేసే వృత్తి మనది. అలాంటి మన కులంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఎవరు కష్టాల్లో ఉన్నా మనమందరం చేయి చేయి కలిపి నిలబడాలి. ఇంద్రకంటి రాములు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం అని తెలిపారు. ఒక్కరి కన్నీరు తుడిచినా అది వేయి పుణ్యాలతో సమానం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్న రజక సంఘం చర్యను గ్రామ ప్రజలు, కులస్తులు ప్రశంసిస్తూ, సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మానవీయ కార్యక్రమంలో సంఘం పెద్దలు ఇంద్రకంటి అక్బర్, ఇంద్రకంటి లింగస్వామి, సుందరకంటి బాలస్వామి, ఇంద్రకంటి కృష్ణయ్య, వస్త్రాల ఆంజనేయులు, చెన్నారం ఈశ్వర్ పాల్గొని ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.

# వాడుకలో లేని ఖబరస్తాన్ భూమిపై గద్దల కన్ను

### అమ్మి సొమ్ము చేసుకోవడానికి అక్రమార్కుల పావులు

### మున్సిపల్ రహదారి ఉన్నా మేము అనుమతి ఇప్పిస్తామంటూ భ్రమలు

### కాసులకు కక్కుర్తి పడి కొంతమంది ముస్లింనేతల ఆసక్తి

### వక్ఫ్ బోర్డ్ గెజిట్ లో నమోదయి ఉన్న ఖబరస్తాన్ కబ్జా కోసం తెరవ వెనుక ప్రయత్నాలు





**సత్తుపల్లి ,అక్షిత న్యూస్:** 1990 జనవరి 01 గెజిట్ నెంబర్-4-ఎ, సీరియల్ నెంబర్ -10555,సర్వే నెంబర్ -131లో గల వక్ఫ్ బోర్డు ద్వారా రిజిస్టర్ అయిన పాత సెంటర్లోనిముస్లింల పాతఖబరస్థాన్(ఖననవాటిక)పైన అక్రమార్కుల కన్ను పడింది. అప్పట్లో ఒక దాత తన సొంత ఆస్తిలో0.20 కుంటలు(అలా ఎకరం భూమి)స్థలాన్ని ఖబరస్థాన్ కోసం మసీదుకు వక్ఫ్ బోర్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడంజరిగింది. ప్రస్తుతం అక్కడ 0.13 కుంటలు మాత్రమే ప్రహరీ గోడ కట్టి ఉన్నది, మిగిలిన ఏడు కుంటలు ఆక్రమణలో ఉంది.ఆ స్థలం కంకరనేల(మొరంనేల)కావడంతో చనిపోయిన వారిని ఖననం చేయడానికి తవ్వాలంటే ఇబ్బందిగా ఉందనే విషయం ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు దృష్టికి తీసుకుని వెళ్లడంతో ముస్లింలకు సత్తుపల్లి పట్టణంలో ప్రస్తుత జవహర్ నగర్ లో (అప్పట్లో జవహర్ నగర్ లేదు)మరో ఈద్గా తో పాటు ఖబరస్థాన్ కొరకు స్థలం కేటాయించడం జరిగింది. కొత్తగా కేటాయించిన ఖబరస్థాన్ (సర్వే నెంబర్ -173/1/పి,1.16 ఎకరాలు (ఆక్రమణకు గురి కాగా మిగిలిన స్థలం)నేల మెత్తగా తవ్వడానికి అనుకూలంగా ఉండడంతో ముస్లింలు చనిపోతే కొత్త స్థలంలోనే ఖననం చేస్తూ వస్తున్నారు. పాత ఖబరస్థాన్ ను రంజాన్,బక్రీద్,మొహరంతదితర పర్వదినాల వేళల్లోమాత్రమే సందర్శించి తమ పూర్వీకుల కోసంప్రార్థనలుచేస్తూవస్తున్నారు.

ప్రజలు నిత్యం రాకపోకలు లేకపోవడాన్ని గమనించి ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు ఆ స్థలాన్ని ఎలాగైనా అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి తెర వెనుక ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకసారి ప్రజలకు దానం చేసిన ఆస్తి పైన ప్రజలకే పూర్తి హక్కు ఉంటుంది. ఒకసారిమున్సిపాలిటీకి గానీ పంచాయతీకి గానీ రోడ్డు కోసం స్థలం కేటాయించిప్రభుత్వ రికార్డుల్లో నమోదైతే ఆ రోడ్డుపైన ప్రజలందరికీ హక్కు ఉంటుంది. సరిహద్దు గోడ వరకు మున్సిపాలిటీ రోడ్డు ఉంది ఆ రోడ్డుపైన రాకపోకలు చేసుకోవడానికి అందరికీ హక్కు ఉంటుంది. ఎవరైనా ప్రజల కోసం పని కావాలి అంటే చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీ లేదా మంత్రి దగ్గరకు వెళతారు కానీ ముస్లింల ఖబరస్థాన్ కు గేటు పెట్టుకోవడానికి నేను అనుమతి ఇప్పిస్తానంటూ పట్టణానికి చెందిన ఒక మోతెబరి చెప్పడం,గొర్రెల్లా అతని వద్దకు తీసుకుని వెళ్ళడం లోనే మతలబు ఏమిటి అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దానికి మేము ఎంతో కృషి చేస్తున్నాం అంటూ కొందరు ముస్లింనేతలు ప్రజలను మభ్యపెట్టడం ఏమిటి? అని పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు

**అసలు కథ ఇదే!**

గత 50 ఏళ్ళ క్రితం ప్రజలకు దానం చేసిన భూమికి మేమే వారసులం అంటూ కొంతమంది అక్రమార్కులు మాన్యువల్ పహాణీలు(నకిలీ పహాణీలు) పట్టుకుని మేమే ఈ భూమికి యజమానులం వారసులం అంటూ ఆ భూమి అమ్మి సొమ్ము చేసుకోవడానికి తెరవెనుక ప్రయత్నాలు జరుపుతున్నారని గుసగుసలాడుకుంటున్నారు.ప్లాట్ కొనడానికి వచ్చే పార్టీలకు దారి కావాలి కనుక ఖబరస్థాన్ గోడ పడగొడితే దారి వస్తుంది అని అది ముస్లింలందరికీ ఉపయోగ పడుతుంది అని మభ్యపెడుతూ ఉన్నారు.దారి వాడుకోవడానికి ఆల్రెడీ మున్సిపల్ రికార్డుల్లో కేటాయించబడిన రోడ్డును వాడుకోవడానికి ఆంక్షలు లేకుండా చేస్తాం అంటూ మభ్యపెడుతున్నారు. దీనికి అక్రమార్కులు కొందరు ఒక ముఠాగా ఏర్పడి పావులుకదుపుతున్నారని సత్తుపల్లి పట్టణంలో చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా మసీదు కమిటీ వారు నిజానిజాలు ప్రజల ముందు పెట్టి ఖబరస్థాన్ స్థలాన్ని కబ్జాదారుల పాలు కాకుండా కాపాడి పట్టణ మరియు నియోజకవర్గ ముస్లిం లకు ఉపయోగపడేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముస్లింలు కోరుతున్నారు.

# విద్యార్థుల మృతి అత్యంత విషాదకరం..

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు**

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది**

**ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ ఆ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల అక్షితబ్యూరో:** మల్యాల మండలంలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతూ సమీకృత బాలుర వసతి గృహంలో ఉంటున్న ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందడం అత్యంత విషాదకరమని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.

సోమవారం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మృత విద్యార్థుల కుటుంబ సభ్యులను



పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఘటనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ,లి మల్యాలలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విరామ సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా పాఠశాల ఆవరణ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు.

కొంతసేపటి తర్వాత వారు పాఠశాలకు తిరిగి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు గాలింపు చర్యలు చేపట్టారని చెప్పారు.

గాలింపు సందర్భంగా పాఠశాల, హాస్టల్‌కు సమీపంలోని కొత్తకుంట వద్ద విద్యార్థుల దుస్తులు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు.

అనంతరం పోలీసు శాఖ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో కలిసి కుంటలో గాలింపు చేపట్టగా, దురదృష్టవశాత్తు ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్, సంఘటనకు దారితీసిన పరిస్థితులను పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు.

విచారణలో ఎవరి నిర్లక్ష్యం ఉన్నా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆయన, విచారణలో విధుల్లో నిర్లక్ష్యం తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, డి ఈ ఓ రాము, ఇతర అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యత ద్వారానే సంపూర్ణ అభివృద్ధి

**చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** ప్రజలు ఐక్యమత్యంగా ఉండడం ద్వారానే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతి ప్రజ్వలన ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి విభేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉండడంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు."చేయి చేయి కలుపుదాం...అభివృద్ధి సాధించుకుందాం" అనే నినాదంతో ఏర్పడిన విద్యానగర్ కాలనీ ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. మున్సిపాలిటీకే ఆదర్శంగా నిలుస్తున్న విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ముత్యాల హన్మంత రెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి, కాలనీ గౌరవ అధ్యక్షుడు మండల్ సుభాష్ చంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వనం రాజు, కోశాధికారి ముటుకుల్లోజు సదానంద చారి, ప్రతినిధులు ఢిల్లీ శంకర్ రెడ్డి ,చిరందాసు ధనుంజయ, ముటుకుల్లోజు ప్రభాకరాచారి ,బొడ్డు సంజీవరెడ్డి, సందగళ్ళ నాగరాజుగౌడ్, కొంపల్లి వెంకటరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, దాసోజు సంపూర్ణ చారి, వీసం నరసింహారెడ్డి, కొయ్యడ వెంకన్న, దండెం సత్తిరెడ్డి, గుంటోజు జంగయ్య చారి, వీరమల్ల సూర్యనారాయణ, కొర్పురి గోపాల్ ,నల్లమల పూర్ణచంద్రరావు, బొబ్బిళ్ళ దనేష్ కుమార్, ఆందోజు నాగభూషణ చారి, ముటుకుల్లోజు అశోక్ కుమార్, సూరోజు సత్యనారాయణ, కర్నాటి శ్యాం ప్రసాద్, కొత్త వెంకటేశం, జిల్లా బిక్షం, పిల్లలమర్రి దామోదర్, బొంగు మహేష్ ,బైరు కృష్ణ, ఉడుగు అశోక్ కుమార్, కొలను ప్రమోద్, ఉయ్యాల జంగయ్య లు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్**



**కరీంనగర్ అక్షిత న్యూస్:** జనసేన నాయకులు, న్యాయవాది భేతి మహేందర్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలు చేస్తూ, ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకోకపోతే, బేతి మహేందర్ రెడ్డి పై పరువు నష్టం దావాకేసుతో పాటు చట్టపరమైన చర్యలు చేపడతానని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్ హెచ్చరించారు. మంగళవారం కరీంనగర్లో సుధాకర్ పటేల్ మాట్లాడుతూ తన కమిట్‌మెంట్ గురించి హిందుత్వవాదులందరికీ తెలుసనని, కాషాయ జెండా, కమల పువ్వు జెండా ఎత్తుకొని దశాబ్దాలుగా హిందువుల ఐక్యత కోసం పోరాడుతున్న వ్యక్తినని, కార్పొరేషన్ ఎన్నికల నుంచి మహేందర్ రెడ్డి తన పై కక్ష పెంచుకుని అసత్య ప్రచారాలు చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తున్నారన్నారు. బేతి మహేందర్ రాజకీయంగా ఎదగాలి కానీ, ఇలాంటి వ్యక్తిగత, చౌకబారు విమర్శలు మానుకుంటే మంచిదన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా మాట్లాడిన అంశాలను ఓపిక పట్టానని, ఒకవేళ ఇకపై కూడా ఇలాగే వ్యవహరిస్తే సాక్ష్యాధారాలతో భేతి మహేందర్ రెడ్డిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని, చట్టపరమైన చర్యలు చేపడతానని సుధాకర్ పటేల్ స్పష్టం చేశారు.

# నార్లాపూర్ గ్రామ ఎస్సీ దళిత కుటుంబాలకు నివాస ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

**సిపిఎం ఆధ్వర్యంలో**

**కొల్లాపూర్ ఆర్డిఓకు వినతి పత్రం**




**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామంలో పేదలందరికీ సొంత ఇల్లు గౌరవంగా బ్రతికే హక్కు అనే నినాదంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నార్లాపూర్ గ్రామ నిరుపేద ఎస్సీ కుటుంబాలకు మద్దతుగా వినతి పత్రం సమర్పించరు.

సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ బి. శివవర్మ ఆధ్వర్యంలో నార్లాపూర్ గ్రామ ఎస్సీ కుటుంబ సభ్యులు కొల్లాపూర్ ఆర్డిఓ శ్రీ బన్సిలాల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. నార్లాపూర్ గ్రామంలో నివసిస్తున్న నిరుపేద ఎస్సీ కుటుంబాలకు సొంత స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే ఆర్డిటి సమస్త ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపిస్తామని అంగీకరించింది. కానీ ఇళ్ల నిర్మాణానికి నివాస ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. అందుకే ఆయా కుటుంబాలకు వెంటనే నివాస ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని వినతిలో కోరరు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి. శివవర్మ మాట్లాడుతూ, సంవత్సరాలుగా నార్లాపూర్ గ్రామంలో ఉంటున్నా కూడా ఎస్సీ నిరుపేద కుటుంబాలకు సొంత స్థలం, సొంత ఇల్లు అనేది కల గానే ఉంది. ఇప్పుడు ఆర్డిటి సమస్త సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది. ప్రభుత్వం కూడా పేదలకు ఇళ్లు ఇస్తున్న నేపథ్యంలో, వారికి ఉన్న ఒకే అడ్డంకి నివాస ధ్రువీకరణ పత్రం. కాబట్టి మానవతా దృక్పథంతో వెంటనే ఆ కుటుంబాలకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలి అని కోరారు. ఆర్డిఓ బన్సిలాల్ వినతి పత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. నార్లాపూర్ గ్రామంలోని నిరుపేద ఎస్సీ కుటుంబాలకు నివాస ధ్రువీకరణ పత్రాలు తప్పకుండా మంజూరు చేయిస్తాం. ఎవరికీ అన్యాయం జరగదు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ గ్రామస్తులు, ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం చుట్టూ 200 మీటర్ల వరకు ఇతర విగ్రహాలకు అనుమతివ్వొద్దు

**అధికారులకు యువజన సంఘం వినతి**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నెక్కొండ మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సెంటర్, కూడలి పరిసర ప్రాంతాల్లో నిబంధనల ప్రకారం రెండు వందల మీటర్ల దూరం వరకు ఎలాంటి ఇతర రాజకీయ నాయకుల విగ్రహాలు గానీ, స్థూపాలు గానీ ఏర్పాటు చేయడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని కోరుతూ నెక్కొండ మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నెక్కొండ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఈదునూరి శివాజీ ఆధ్వర్యంలో నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అలాగే పంచాయతీ ఈవో సదానందన్‌ను నేరుగా కలిసి ఈ అధికారిక దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రాంతానికి తగిన దూరం పాటించకుండా సమీపంలోనే ఇతర విగ్రహాలు లేదా స్థూపాలకు అనుమతులు ఇస్తే, రానున్న రోజుల్లో శాంతిభద్రతల పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, ఆయన స్ఫూర్తిని చాటే ఈ పవిత్ర ప్రదేశాన్ని ఎలాంటి వివాదాలకు తావులేకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరూ సమానమే అనే భావనతో శాంతియుతంగా, చట్టబద్ధంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఐక్యంగా కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు యువజన సంఘం సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్య అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఈ నెల 15వ తేదీలోగా 2 జతల ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కోచింగ్ అవకాశాలను విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ కాలనీలో ఉన్న ఎస్సి స్టడీ సర్కిల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన, బోధన, మరియు శిక్షణ నిర్వహణను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్‌లో డిజిటల్ బోర్డ్స్, స్టడీ చేర్స్, కంప్యూటర్స్ అవసరమని విద్యార్థులు కోరారు.



అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి కొద్దిసేపు తరగతి గదిలో కూర్చొని బోధన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్.ఎస్.సి, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, గ్రూప్స్, తదితర ఉద్యోగ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ వ్యవధి , విద్యార్థుల హాజరు తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 93 మంది విద్యార్థులకు 5 నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. తనిఖీలో భాగంగా స్టడీ సర్కిల్‌కు సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని, క్రమశిక్షణతో చదివితే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాదం శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల జోలికొస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

**కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ**

**గణపవరం రోడ్డులో చెట్లను ధ్వంసం చేసిన ప్రభుత్వ భూమిని పరిశీలించినఆర్డీవో**



**అక్షిత న్యూస్ మునగాల:** ప్రభుత్వ భూములు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా అట్టి వారిపైచట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గణపవరం రోడ్ లో ఆర్ అండ్ బి రహదారి వెంట మునగాల రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 490 91లో 35 గుంటల విస్తీర్ణంలో ఉన్న లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు ఇట్టి ప్రభుత్వభూమిలో మునగాల గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందినవారు అక్రమంగా ఆక్రమించుకొని ఇటీవల మునగాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల చేత నాటిన మొక్కలను ధ్వంసం చేసిచెట్లు నాటడం కోసం కోసం ఏర్పాటుచేసిన గుంతలను పూడ్చివేసిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారుఉపాధి హామీ కూలీలు నాటిన చెట్లను ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా పోలీస్ శాఖకు ఫిర్యాదు చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేసేటట్లు చర్యలు చేపట్టాలని స్థానిక తహసిల్దార్ సరిత కు,మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కు ఆయనఆదేశాలు జారీచేశారు

అదేవిధంగా సదరు ప్రభుత్వ భూమి నేటికీ రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిగానే ఉన్నదని ఇట్టి భూమి ఎవరికి చెందినది కాదని, దీనిపై కోర్టు నుండి ఎలాంటి పెండింగ్ కేసులు లేవని కావున తక్షణమే విలువైనప్రభుత్వ భూమి చుట్టూ రక్షణ కంచ ఏర్పాటు చేసి అట్టి భూమిలో మరల తిరిగి చెట్లు నాటాలని ఆయన రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలోతహసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్ ఆర్ఐ రామారావుమునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రెసిడెన్సియల్ గురుకుల బాలికల పాఠశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం...**

**చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** విద్యార్థులు సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మన్మథ కుమార్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని టీజీ ఆర్ఎస్ జూనియర్ కళాశాల, పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ జి.మన్మథ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు, యూపీఐ మోసాలు, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా మోసాలు, ఫేక్ జాబ్ ఆఫర్లు, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాలు గురించి సీఐ మన్మథకుమార్ విద్యార్థులకు వివరించారు.

అలాగే గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మవద్దని, ఓటీపీ , ఏటిఎం పిన్ , సి.వి.వి, పాస్‌వర్డ్లు, బ్యాంక్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని, ఫోటోలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకూడదని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న విషయాలను విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, తమతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారికి కూడా సైబర్ భద్రతపై తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.